# Press clippings appeared on 27/9/2015 "Haritha Haram"




# ECIL's green drive

OUR BUREAU

Electronics Corporation of India Limited (ECIL) took up a plantation drive of over 200 saplings under the Telanganaku Harita Haram programme. Chairman and Managing Director P Sudhakar and other senior executives of ECIL planted saplings. NGO 'Say Trees Environmental Trust' was also associated with this plantation drive.

**The Hans India**

# 'హరితహారం'లో అందరూ భాగస్వాములు కావాలి

## ఈసీఐఎల్ సీఎండీ సుధాకర్

చర్లపల్లి, సెప్టెంబర్ 26 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగసాములు కావాలని ఎలక్ట్రానిక్ కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్ (ఈసీఐఎల్) సీఎండీ సుధాకర్ పేర్కొన్నారు. శనివారం హరితహారం కార్యక్రమంలో భాగంగా ఈసీఐఎల్ పరిశ్రమలో రెండో విడుత మొక్కలు నాటే కార్యక్రమాన్ని సే ట్రీస్ కార్యకర్తలతో కలిసి ఆయన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమలో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికులు తమ పరిసరాల్లో విధిగా మొక్కలు నాటి కాలుష్య నివారణను అరికట్టాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఈసీఐఎల్ పరిశ్రమలో 200 వందలకు పైగా మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో డైరక్టర్ పర్సనల్ శీఎస్‌బీ బాబు, అధికారులు లక్ష్మీనారయణ, వివిధ విభాగాల అధికారులులతో పాటు సే ట్రీస్ ఎన్‌జీఓ కార్యకర్తలు తదితరలు పాల్గొన్నారు.

**మొక్కలకు నీరు అందించేందుకు కృషి : పారిశ్రామిక వాడ జోనల్ మేనేజర్ శ్యాం సుందర్**

చర్లపల్లి పారిశ్రామిక వాడల్లోని పారిశ్రామిక వేత్తలు మొక్కలను తమ పరిశ్రమల ఆవరణలో పెంచి పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి కార్యదర్శి సభ్యుడు అనిల్ కుమార్ అన్నారు. శనివారం హరితహారం కార్యక్రమంలో భాగంగా పారిశ్రామిక వాడ మున్సిపాలిటీ ఆధ్వర్యంలోని ఫేజ్-1లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పరిసరాల్లో మొక్కలు నాటే కార్యక్రమాలను విధిగా చేపట్టి కాలుష్య పరిరక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. మొక్కలు విధిగా నాటేందుకు పారిశ్రామిక వేత్తలు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలన్నారు. టీఎస్ఐఐసీ జోనల్ మేనేజర్ శ్యాం సుందర్ మాట్లాడుతూ పారిశ్రామిక వాడల్లోని గ్రీన్‌బెల్ట్ ఏరియాలలో మొక్కలను నాటేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆయా విభాగాల అధికారులు పి.విశ్వనాథం, రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ఉద్యమించి అవగాహన కల్పించాలని సూచించారు. అంతకు ముందు పారిశ్రామిక వాడ మున్సిపాలిటీ చైర్మన్ మనోహర్‌రాజు, కార్యదర్శి కట్టంగూర్ హరిశ్‌రెడ్డిలు ప్రసగించారు. పారిశ్రామిక వాడ మున్సిపాలిటీ పీసీబీ ప్రాంతీయ అధికారి వెంకన్న, కమిషనర్ కళావతి, మాజీ చైర్మన్లు జీఎస్ రెడ్డి, వెంకటరామిరెడ్డి, ఆర్‌జె. మోహన్‌రావు, పారిశ్రామిక వాడ కోశాధికారి రోషిరెడ్డి, పారిశ్రామిక వేత్తలు సాంబిరెడ్డి, వెంకటరత్నం, సుధాకర్‌రెడ్డి, సురేష్, సుబ్రమణ్యం, గోపాల్ కృష్ణ, రాంబాబు, లక్ష్మణ్‌రావు, శశిధర్, డీసీ రెడ్డిలతో పాటు పెద్ద సంఖ్యలో పారిశ్రామిక వేత్తలు తదితరులు పాల్గొన్నారు.



మొక్కలకు నీరు పోస్తున్న ఈసీఐఎల్ పరిశ్రమ సీఎండీ సుధాకర్ తదితరులు



హరితహారం కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, పారిశ్రామిక వేత్తలు

**Namastey Telangna**

# మొక్కలు నాటితేనే పర్యావరణ రక్షణ

కుషాయిగూడ, న్యూస్‌టుడే: మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని ఈసీఐఎల్ సీఎండీ పి.సుధాకర్ అన్నారు. హరితహారంలో భాగంగా ఎలక్ట్రానిక్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఈసీఐఎల్) సంస్థలో శనివారం రెండో విడత మొక్కలను నాటారు. ఈ సందర్భంగా సీఎండీ పి.సుధాకర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలన్నారు. అలాగే సే ట్రీ ఎన్‌జీఓ సంస్థ సహకారంతో 200 మొక్కలను కంపెనీ ఆవరణలో నాటారు. ఈ కార్యక్రమంలో ఈసీఐఎల్ డైరెక్టర్ పర్సనల్ వి.ఎస్.బి.బాబు, అధికారులు పాల్గొన్నారు.



మొక్కలను నాటుతున్న ఈసీఐఎల్ సీఎండీ పి.సుధాకర్

**Eenadu**

## ఈసీఐఎల్‌లో హరితహారం

**కుషాయిగూడ:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా శనివారం కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఈసీఐఎల్) సంస్థ ఆవరణలో రెండవ విడత మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ముఖ్యఅతిథిగా హాజరైన సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ పి.సుధాకర్ మొక్కలను నాటారు. తెలంగాణ రాష్ట్ర భూభాగంలో 33 శాతం చెట్లు పెంచాలనే రాష్ట్ర పర్యావరణశాఖ సంకల్పాన్ని చేరుకునే దిశగా కృషి చేస్తామని ఆయన హామి ఇచ్చారు. కార్యక్రమంలో సంస్థ డైరక్టర్ పర్సనల్ బి.ఎస్.బి.బాబు, సీఆర్‌ఓ లక్ష్మీనారాయణ, సే ట్రీస్ స్వచ్ఛంద సంస్థ, ప్రతినిధులు పాల్గొన్నారు.

**Sakshi**